


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శనివారం 31 జనవరి 2026

# కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదంతొక్కిన చేనేతలు...

# చేనేత కార్మికులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ....!!




పెనుకొండ, జనవరి 30 (అనంతప్రభ)
నేడు శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మండల కేంద్రంలో కొన్ని దశాబ్దాలుగా చేనేత పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్న వేలాది కుటుంబాలను నాశనం చేసే దిశగా అబద్ధపు హామీలతో అధికారాన్ని దొంగలించిన ఈ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేనేత, మరమగ్గాల నేతన్నలతో కలిసి (నేతన్నలకు తోడుగా -వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా) "చేనేతల పోరు" కార్యక్రమం నిర్వహించిన మాజీమంత్రి,శ్రీసత్యసాయిజిల్లా ¯హా=జ్రూ జిల్లాఅధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషాశ్రీ చరణ్ గారు..

ఈ కార్యక్రమంలో భాగంగా ఉషాశ్రీ చరణ్ గారు మాట్లాడుతూ..

దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి నాడు జగనన్న ప్రభుత్వంలో ఉన్నప్పుడు నేతన్నలకు భరోసాగా ప్రతి ఏడాది 24 వేల రూపాయలు వైయస్సార్ నేతన్న నేస్తం ఇచ్చి నేతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు ఒక జగన్మోహన్ రెడ్డి గారు, ఆప్కో బకాయిలు 108 కోట్లు రూపాయలు చెల్లించి చేనేత కార్మికుల జీవితాలు మార్చిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి గారు, జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు 50 సంవత్సరాలు కు అర్హుడైన ప్రతి నేతన్నకు ప్రతి నెల కొత్త పెన్షన్ అమల్లోకి తెచ్చి, నేతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అని అన్నారు..
ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇక్కడున్న జౌళిశాఖ మంత్రి సవిత చేనేత వ్యవస్థను నిర్వీర్వం చేస్తూ, నేతన్నల జీవితాలను నాశనం చేసే దిశగా పనిచేస్తుందన్నారు..
నాడు జగనన్న ప్రభుత్వం నేతన్నలు బాధలు చూసి కేంద్రంలో ప్రధానితో మాట్లాడి వారి సహకారంతో జగనన్న ఉన్నప్పుడు పట్టు రేషం ధర 3500 నుండి 3700 దాకా పెంచనివ్వకుండా అమలు చేశారు,.....ఈ కూటమి ప్రభుత్వంలో పట్టు రేషశీ ధర 6300 నుండి 6500 పెరిగిపోయిందన్నారు..

ఇకపోతే పట్టుచీరకు వాడే జెర్రీ రేట్లు చూస్తే ఆకాశానంటాయి..
నేను నేతన్న కోసం వారికి అండగా నిలిచేందుకు "చేనేతల పోరు" కార్యక్రమం అనౌన్ చేయగానే, కొన్ని గంటల వ్యవధిలోనే ఇక్కడున్న చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అమరావతికి వెళ్లి ఏప్రిల్ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ అంటూ రెండు సంవత్సరాల తర్వాత మంత్రి సవితకు గుర్తొచ్చిందన్నారు..
కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో చేనేత రంగానికి 25 వేల కోట్లు కేటాయించాలని,రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 2000 కోట్లు చేనేత రంగానికి కేటాయించి నేతన్నలను ఆదుకోవాలని అన్నారు..
సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన 203 కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలన్నారు..
రాష్ట్ర ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన మేరకు ప్రతి సంవత్సరం 25వేల రూపాయలు ఆర్థిక సహకారం, నేతన్నలందరికీ చేనేత ఉపవృత్తుల చేసుకొనే కార్మికులకు కూడా జాప్యం లేకుండా లేకుండా విడుదల చేయాలన్నారు..
అప్పుల బాధతో ఆత్మహత్యలతో మరణించిన చేనేత కార్మిక కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలన్నారు..
జగనన్న ప్రభుత్వంలో కొత్త చేనేత పెన్షన్లు ఇవ్వడం జరిగింది, అప్పటినుంచి ఇప్పటివరకు ఏ ఒక్కరికి పెన్షన్లు అమలు కావడం లేదు, దీనిపైన మంత్రి సవిత తన దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికుడికి నూతన పెన్షన్ అమలు చేయాలన్నారు..
కేంద్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధించాలని ఉషాశ్రీ చరణ్ గారు మీడియాకు వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మరియు నేతన్నలు తదితరులు పాల్గొన్నారు..

# విభజన హామీల అమలుకు బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలి!



అనంతపురము, జనవరి 30 (అనంతప్రభ)
రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరములు గడుస్తున్నా ఇంతవరకు ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చర్యలు శూన్యం.అందుకే ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడుతున్న కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, ఉపాధి హామీ చట్టం-2005 ను యధాతతంగా అమలుపరచాలని, హంద్రీ-నీవా,గాలేరు-నగరి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి యుద్ధ ప్రాతిపదికపై పూర్తిచేసి నికరజలాలు కేటాయించాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక డిమాండ్ చేస్తున్నది.
అదేవిధంగా2014 విభజన చట్టంలో పొందుపరిచిన 14 లక్షల కోట్ల విలువ కలిగిన అంశాలను పొందుపరచడం జరిగిందని,అందులో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ,పోలవరం ప్రాజెక్టును కేంద్రంగా నిర్మించడం,అమరావతి రాజధాని నిర్మాణానికి ఆర్థిక విసులపాటు,గెజిట్ నోటిఫికేషన్, సెక్షన్ 95 ప్రకారం విద్యాసంస్థలలో ఉమ్మడి ప్రదేశాల ద్వారా జరిగిన నష్టాన్ని పూడ్చడం,రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులను 52:48 రేషియోలో పంచాలని, షెడ్యూల్ 13 ప్రకారం జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు కోసం 11 వేల కోట్లు కేటాయించగి అందులో కేవలం ఎనిమిది మాత్రమే స్థాపించి, మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని,మిగిలిన వాటిని వెంటనే పూర్తి చేయాలని,పరిశ్రమలు మౌలిక వసతుల హబ్, ప్రత్యేక ప్యాకేజీ,దుగరాజుపట్నం పోర్ట్, కడప స్టీల్ ప్లాంట్,పెట్రో కారిడార్,ఇండస్ట్రియల్ కార్డార్స్, రైల్వే జోన్,రాపిడ్ రైల్ అండ్ రోడ్ కనెక్టివిటీ, అమరావతి,హైదరాబాదు, మధ్యలో మెట్రో రైల్, విశాఖపట్నం,విజయవాడ, గుంటూరు,తెనాలి,రీజన్. బెంగళూరు,కడప,అమరావతి రైల్వే లైను ఎక్స్టెన్షన్, ఎయిమ్స్ మంగళగిరిలో ఏర్పాటు చేసిన కారణంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పూనుకోవాలి.

ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు:- కేవీ రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక.జి.నారాయణరెడ్డి,జిల్లా అధ్యక్షులు.ఏ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి.సాకే హరి జిల్లా ఉపాధ్యక్షులు.బాబు జిల్లా కార్యదర్శి

# మహాత్ముడి స్ఫూర్తితో వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన



అనంతపురం, జనవరి 30 (అనంతప్రభ)
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాటలో.. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా ముందుకెళ్దామని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో గాంధీజీ 78వ వర్ధంతి సందర్భంగా శింగనమల సమన్వయకర్త శైలజానాథ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పి చైర్పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ శాంతి, సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని మన దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ స్ఫూర్తితో ఆ రోజు దేశమంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక గాంధీజీ ఏనాడూ పదవులను ఆశించలేదని చెప్పారు. ఈ రోజు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం గాంధీ పేరును కూడా చరిత్ర నుంచి తీసేయాలని చూడడం దుర్మార్గమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాని మోదీ ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీ గానీ ఆర్గనైజేషన్లు గానీ ఆనాడు చొరవ చూపలేదన్నారు. కానీ చరిత్రను మాత్రం వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు తొలగించడం దుర్మార్గమని..ఇది తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్టేనని అన్నారు. గాంధీజీ నేటి తరానికే కాదు భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకులన్నారు. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని అన్నారు. సచివాలయ వ్యవస్థను తెచ్చి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించామని గుర్తు చేశారు. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టడానికి తన జీవితాన్ని అర్పించిన మహాత్మా గాంధీ ఈ దేశ పురోగమనానికి ఎప్పుడూ ఓ దిక్సూచిగా నిలుస్తారని కొనియాడారు

# స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం ప్రారంభించిన డాక్టర్ జయలక్ష్మి ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ, (డిఎల్ఏ టి ఓ.)



అనంతపురం, జనవరి 30 (అనంతప్రభ)
జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అందులో భాగంగా ఈరోజు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు కుష్టు వార్డు విభాగంలో మహాత్మాగాంధీ వర్ధంతిని కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కుష్టు మరియు ఎయిడ్స్ టీ బి నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి ప్రారంభించారు.
అనంతరం వార్డు నందు చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్తులకు పళ్లు, బ్రెడ్ తో పాటు మైక్రో సెల్యులర్ రబ్బర్ చెప్పులను వారికి అందజేశారు అనంతరం ఆదిమూర్తి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసినటువంటి కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం లో పాల్గొని కుష్టి వ్యాధి ఒక సాధారణమైన వ్యాధి అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చికిత్సలు అందించడం జరుగుతుందని ప్రాథమిక దశలోనే శరీరంపై మచ్చలు ఉన్నప్పుడు చికిత్సలు పొందినట్లయితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. 30 తేదీ నుండి 15 ఫిబ్రవరి తేదీ వరకు జరుగు అవగాహన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కుష్టి వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని అంతిమంగా కుష్టు వ్యాధిని నిర్మూలించాలని కోరారు. కార్యక్రమం చివరిలో కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్ రెడ్డి డాక్టర్ శివారెడ్డి, పీఎంఓ నాగన్న, ఫిజియోథెరపిస్ట్ రాముడు, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి



ఆత్మకూరు, జనవరి 30 (అనంత ప్రభ)
కూడేరు మండలం, పి.నారాయణపురంలో కౌలు రైతుల గుర్తింపు కార్డులు జారిపై శుక్రవారం రోజున జి మల్లికార్జున అధ్యక్షతన ప్రత్యక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కౌలురైతులు గణనీయంగా ఉన్నప్పటికీ కౌలుగుర్తింపు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ. కాటమయ్య, పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డు లేకపోవటం వల్ల అనంతపురం జిల్లాలో కందులు పండించిన కౌలురైతులు కొనుగోలు కేంద్రంలో మద్దతు ( క్వింటా రూ.8000లు) ధరకు అమ్ముకోలేక క్వింటా కందులను కేవలం రూ. 6వేలకు దళారులకు అమ్ముకొని నష్టపోయారని ప్రభుత్వంపై మండి పడ్డారు.మద్దతు ధరకు, కౌలు రైతుల అమ్ముకున్న ధరకు మధ్య వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూపంలో కౌలురైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎ. కాటమయ్య పి. జమలయ్య మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వేలాది ఎకరాల్లో దేవాలయం భూములు సాగు చేస్తున్న కౌలురైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారని వారికి ఎటువంటి గుర్తింపు లేకపోవడంతో కౌలురైతులు చాలా ఇబ్బందులు
ఎదుర్కొంటున్నారన్నారు.
కౌలురైతులకు గుర్తింపు కార్డులు లేక పోవడం ,ఇ-పంట నమోదు చేయక పోవడంతో పి.నారాయణపురం గ్రామంలో క్వింటా కందులను రూ.8వెలుకు బదులు కేవలం రూ.5500 నుంచి రూ.6000లోపు అమ్ముకుని నష్టం పోయారని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. జిల్లాలో కౌలురైతులకు ఒక్కరికీ కూడా పంటరుణాలు ఇవ్వకపోవడం చాలా దారణమని ధ్వజమెత్తారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయక పోవడం ఎన్నికల హామీలను తుంగలో తొక్కినట్లైయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి నీలపాల రామకృష్ణ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాము గ్రామ కౌలురైతుల సంఘం నాకులు ఆశాది రాజు, సురేష్ కుమార్ రెడ్డి ,హనుమంతు రెడ్డి, పి హక్కుల రెడ్డి ,లక్ష్మారెడ్డి, జె. నాగన్న తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కోర్టు ల్లో మధ్యవర్తిత్వంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు




అనంత, జనవరి 30 (అనంతప్రభ)
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,జిల్లా కోర్టు ప్రాంగణం, అనంతపురము.
తేది. 30-01-2026 నాలగవ రోజు మధ్యవర్తిత్వంపై కొనసాగిన శిక్షణా కార్యక్రమం మరియు
అన్ని కోర్టులలో మధ్య వర్తిత్వం ప్రవేశపెట్టాలని సుప్రీమ్ కోర్ట్ నిర్ణయంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అయిన ఈ. భీమారావు ఆదేశాల మేరకు ఈనెల 27 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అనంతపురము కార్యదర్శి ఎన్.రాజశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వలను ఎలా అమలు చేయాలనే విషయంపై న్యాయవాదులకు నాలగవ రోజు మధ్య వర్తిత్వంపై శిక్షణా కార్యక్రమం కొనసాగించారు. చెన్నై మరియు అలహాబాదు నుండి వచ్చిన మధ్యవర్తిత్వ శిక్షణ సిబ్బంది అనూప్ కుమార్ శ్రీవాస్తవ మరియు శశిదేవిల పర్యవేక్షణలో న్యాయవాదులకు శిక్షణ ఇస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్నిక కాబడిన ఉమ్మడి జిల్లాల న్యాయ వాదులు పాల్గొన్నారు.న్యాయమూర్తులతో వీడియో కాన్ఫ= ంన్స్
జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు ఆధ్వర్యములో స్థానిక జిల్లా కోర్ట్ హాల్ నందు శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని న్యాయమూర్తులకు మధ్యవర్తిత్వంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మధ్యవర్తిత్వ శిక్షణ సిబ్బంది అనూప్ కుమార్ శ్రీవాస్తవ మరియు శశిదేవిల న్యాయమూర్తులకు అవగాహన కల్పించారు

## విశాలాక్షి ఖాదీ సిల్క్ సంస్థలో గాంధీ వర్ధంతి కార్యక్రమం



యాడికి, జనవరి 30 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సంస్థ సెక్రటరీ గుండా నారాయణస్వామి నేతృత్వంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఖాదీ మాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. సత్యం,అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రం సాధించిన బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు విదేశీ వస్తువులకు ప్రత్యామ్నాయంగా స్వదేశీ ఉద్యమాన్ని గాంధీజీ ప్రారంభించారని తెలిపారు. ఖాదీ ఉద్యమం నేటికీ దేశ విదేశాల్లో ఆదరణ పొందుతూ భారతీయ ఫ్యాషన్ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తల హేమ, లింగం చంద్రశేఖర్, కాల్వ శ్రీనివాసులు, కుండా లక్ష్మీనారాయణ, మూలింటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకుల అరెస్ట్




యాడికి, జనవరి 30 (అనంత ప్రభ )
తాడిపత్రి సబ్ డివిజనల్ అధికారి శ్రీ రోహిత్ కుమార్ చౌదరి సూచనల మేరకు యాడికి మండలం కోన ఉప్పలపాడు గ్రామ సమీపంలోని కోన వాటర్ ఫాల్స్ ప్రాంతంలో అనుమానాస్పదంగా కొంతమంది వ్యక్తులు వాహనం నిలిపి ఉన్నారని సమాచారంతో యాడికి సీఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి, యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, రెవెన్యూ సిబ్బందిలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులను గమనించిన వెంటనే అక్కడ ఉన్న ఆరుగురు వ్యక్తుల్లో నలుగురు పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. పెద్దమనుషుల సమక్షంలో విచారణ చేయగా పట్టుబడిన వారిని అజయ్ రాజ్ (25) తండ్రి విజయకుమార్ నివాసం గుత్తి ఆర్ఎస్ మరియు అజయ్ వర్మ (23) తండ్రి జనార్ధన్, నివాసం గుత్తి టౌన్ గా గుర్తించారు. వారు కోనరామలింగేశ్వరస్వామి గుడి సమీపంలోని వాటర్ ఫాల్స్ వద్ద మహేంద్ర ఎక్స్ యూ వాహనం హెచ్ ర్ 26 బి క్యూ 8003లో తమ మిత్రబృందంతో కలిసి చిన్న చిన్న గంజాయి పొట్లములను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రైడ్ నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. పారిపోయిన నలుగురు వ్యక్తులను కూడా త్వరలో పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు (మేల్), ఎంఎల్హెచ్పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి కార్యక్రమం



ఆదోని, జనవరి 30 (అనంతప్రభ)
వైఎస్ఆర్సీపీ ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఆదోనిలోని వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.

అనంతరం వైఎస్ఆర్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షులు బి. దేవా మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అహింసా మార్గాన్ని ఎంచుకొని ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కుదిపివేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని మహానుభావుల్లో మహాత్మా గాంధీ అగ్రగణ్యుడని పేర్కొన్నారు.

అటువంటి అహింసవాది మహాత్మా గాంధీ అడుగుజాడల్లో యువత నడిచి సమాజానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ సెల్ టౌన్ సెక్రటరీ గోపాల్, టౌన్ కౌన్సిలర్ అశోక్, హరి, ఈశ్వర్, శ్రీధర్, సంజప్ప, రంగస్వామి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఏసోబు నరసింహులు, ఇర్ఫాన్ భాష, వీరన్న, వెంకోబా తదితరులు పాల్గొన్నారు

## పెనుగొండ ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ ఐ ఏ ఎస్



పెనుగొండ, జనవరి 30(అనంత ప్రభ )
ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డు రూమ్ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాత రికార్డులను భద్రపరచడమే కాకుండా, కార్యాలయ ప్రాంగణాన్ని మరియు రికార్డు గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.

పారదర్శకతను పెంచేందుకు ప్రతి ఫైల్ను తప్పనిసరిగా 'ఈ-ఆఫీస్' ద్వారానే పంపాలని సిబ్బందిని ఆదేశించారు.

ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి, సిబ్బందికి సమయపాలన పాటించాలని ఆదేశించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం





యాడికి, జనవరి 30 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రం నందు వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ శ్రీ జె.సి. ప్రభాకర్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, ఆయకట్టు దారులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భద్రత, సౌకర్యాల కల్పన, భక్తుల సహకారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ జె.సి. ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి ముగిసే వరకు అన్ని వర్గాల సమన్వయంతో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు అందరూ సహకరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి పంచాయతీ అధికారి అరుణ్ కుమార్, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, గొర్తి రుద్రమనాయుడు, విశ్వనాథ్, తిరంపురం నీలకంత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యాడికిలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ కార్యక్రమం



యాడికి, జనవరి 30 (అనంత ప్రభ )
జిల్లా లెప్రసీ మరియు టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ బి. జయలక్ష్మి ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి పర్యవేక్షణలో డీపీఎంఓ రామచంద్ర, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి, భారతదేశాన్ని కుష్టు వ్యాధి రహిత దేశంగా మార్చాలన్న మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరాన్ని డీపీఎంఓ రామచంద్ర వివరించారు. అదే విధంగా జిల్లా మలేరియా అధికారి డా. ఓబులు ఆదేశాల మేరకు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు డెంగ్యూ జ్వరంపై అవగాహన మాడ్యూల్స్ పంపిణీ చేశారు. ఆ మాడ్యూల్స్లోని అంశాలను పూర్తిగా అధ్యయనం చేసి గ్రామాల్లో ప్రజలకు డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ రామచంద్ర, సీహెచ్ఓ జుబేదా మేడం, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, పీహెచ్ఎన్ శోభకుమారి, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు, ఎంఫిహెచ్ఏ (మేల్), ఎంఎల్హెచ్పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను అరికడదాం..!..బంగారు భవిష్యత్తును నిర్మించుకుందాం




కూడేరు, జనవరి 30 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ రిషోర్స్ సెంటర్ నందు శుక్రవారం రోజున ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, మండల సూపర్వైజర్ సురేఖ అంగన్వాడి కార్యకర్తలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై మరియు కే పీ ఐ ఇండికేటర్స్ లో ఆన్లైన్ లైవ అఫ్ ల పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి మాట్లాడుతూ కే పి ఐ ఇండికేటర్స్ లో వంద శాతం డేటా అప్లోడ్ చేయాలని ఆన్లైన్ ఆప్ లైవ్ ఒకేవిధంగా ఉండాలిని పి ఎం ఎం వి వై లో ఎలిజిబుల్ వున్నా గర్భిణీ లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఉదయం 9 గంటల నుండి 4 వరకు నిర్వహించాలని ప్రతి ఒక్కరు విధి నిర్వహణలో సమయాపాలన పాటించాలని నిర్లక్ష్యం వహించరాదని అలాగే చిన్న పిల్లల యొక్క బరువును ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని అలాగే తక్కువ బరువుతో ఉన్న పిల్లలు ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా బాల్య వివాహాలు అరికట్టేందుకు సమిష్టిక కృషి చేయాలని ప్రతిజ్ఞ నిర్వహించిన అనంతరం ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ మండల సూపర్ వైజర్ సురేఖ, బిపిసి కల్పనా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గాంధీజీ ఆశయ సాధన కోసం ముందుకెళ్దాం తెలుగుదేశం మాజీ కార్పొరేటర్. చంద్రమౌళి



అనంతపురం, జనవరి 30 (అనంతప్రభ)
అనంతపురంఒకటావ వార్డ్ యం. జి. కాలనీ (ఎర్రనెలకొట్టాల)ఈరోజు కి. శే. మోహనదాస్ ఖరం చంద్ గాంధీజీ భారత దేశ ప్రజలు ముద్దుగా గాంధీజీ అంటారు. ఈరోజు టవర్ క్లాక్ నందు 78వ వర్ధంతి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. భారత దేశాన్ని బ్రిటిష్ పాలననుపారద్రోలి మనకు స్వాతంత్ర మన దేశ ప్రజలకు స్వాతంత్ర భారతీదేశం కోసం ఎన్నో ఉప్పు సత్యాగ్రహాలు చేసి ఆ మహనీయుడుకు నివాళి ఘనంగా మరియు పూలుమాల వేసి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గాంధీజీ మన దేశం కోసం ఎన్నో అడ్డంకులను జయంచి స్వంతంత్ర పోరాటం లో బ్రిటిష్ అధికారులను ఒప్పించి మనకు ఈరోజు భారత దేశం ఒక సంపన దేశం గా పిలువబడుతుంది గాంధీజీ చేసిన పోరాటం మరువలేనిది ఈనాడు మన రాష్టంలో కూడా వివిధ మాతాస్తులు జాతులు కులాలు హాయిగా వుంది అంటే ఎంతో శ్రమ వుంది బడుగు, బలహీన వర్గానాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళిఅర్పించి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాని మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ గానీ ఆర్గనైజేషన్లు గానీ ఆనాడు చొరవ చూపలేదన్నారు.. గాంధీజీ నేటి తరానికే కాదు భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకులన్నారు. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్న. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టడానికి తన జీవితాన్ని అర్పించిన మహాత్మా గాంధీ ఈ దేశ పురోగమనానికి ఎప్పుడూ ఓ దిక్సూచిగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమం చంద్రమౌళి, బిల్డర్ రాము, బోయ నగేష్ వైకుటం శీనా ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు.

## మహాత్ముడి చిత్ర పటానికి పుష్పనివాలులు



అనంతపురము, జనవరి 30 (అనంతప్రభ)
జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా మహాత్ముడి చిత్ర పటానికి పుష్పనివాలులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు శాంతి, అహింస ఆయుధాలుగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, స్వాతంత్ర్యం తర్వాత గ్రామ స్వరాజ్యాన్ని ఆకాంక్షించిన మహాత్ముడి కలను గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు సచివాలయ వ్యవస్థ ద్వారా సాకారం చేసారని, ఆ మహాత్ముడి అడుగుజాడల్లో ప్రజల పక్షాన పోరాటానికి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఉ అనంతపురము మాజీ మీూా శ్రీ అనంత వెంకటరామి రెడ్డి గారు, మాజీ మంత్రి ఉ శింగనమల నియోజక వర్గ సమన్వయ కర్త శ్రీ సాకే శైలజానాథ్ గారు, మీూజ శ్రీమతి మంగమ్మ గారు, అనంత నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయరు, కార్పొరేటర్లు,ూా=జూ సీనియర్ నాయకులు, వైసీపీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,శాఖల సమన్వయం తోనే అందరికీ న్యాయ సేవలు




అనంత, జనవరి 30 (అనంత ప్రభ)
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అనంతపురం న్యాయ స్థానాల సముదాయంలో గల న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన సమన్వయ సమావేశానికి విచ్చేసిన వివిధ శాఖల అధికారులతో జిల్లా న్యాయ అధికారి సేవ సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయ వాదులు,పారా లీగల్ వాలంటీర్ల, స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు తో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో అన్ని వర్గాలకు న్యాయ సేవలు అధిక స్థాయిలో అందించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారిచే రూపొందించబడిన బాలల పథకం, మానసిక వైకల్యం వారికి ఏర్పాటు చేసిన పథకం, న్యాయ సేవలు అందరూ అందించేందుకు కోసం ఏర్పాటు చేసిన పథకం జాగృతి, మాదకదవ్వాల బాధితులకు న్యాయ సేవ అందించడం కోసం ఏర్పాటుచేసిన పథకం గురించి వివరిస్తూ అలాగే 100 రోజుల బాల్య వివాహాల నిరోధక కార్యక్రమం గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ శ్రీనివాస్ రావు , సీనియర్ న్యాయవాది హరికృష్ణ,కార్యదర్శి అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ సునీత , వైద్య శాఖ న్యాయ సలహాదారు ఆశా రాణి, పోలీసు అధికారులు, విద్యాశాఖ అధికారులు, పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి వలసల వెల్లువలు



బుక్కరాయసముద్రం, జనవరి 30 (అనంతప్రభ)
సింగనమల నియోజకవర్గంలో కూటమి అరాచక పాలనపై విసుగుతో టీడీపీకి చెందిన పలువురు కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో వారికి వైసీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కూటమికి చెందిన సుమారు 25 మంది కార్యకర్తలు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ వారిని పార్టీలోకి స్వాగతించి కండువాలు వేసి అభినందించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు, ప్రజల పక్షాన ఆయన చేస్తున్న పోరాటాలను గుర్తించి కార్యకర్తలు వైసీపీలో చేరడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో అందరం కలసికట్టుగా పనిచేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 5న జరిగే ప్రమాణస్వీకారానికి ప్రముఖ నేతలకు ఆహ్వానం



ఆదోని , జనవరి 30 (అనంతప్రభ)
డోన్ పట్టణమందు శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ , అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరపు (మన్నే) సుబ్బారెడ్డిఎకర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ మర్యాదపూర్వకంగా కలసి ఫిబ్రవరి 5వ తేదీన జరగబోయే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు.

అదేవిధంగా కర్నూలు పట్టణమందు మాజీ మంత్రివర్యులు కేఈ ప్రభాకర్ , కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కూడా మర్యాదపూర్వకంగా కలసి కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై సంక్షిప్తంగా చర్చ జరగగా, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 5న జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఆకాంక్షించారు



## నారాయణపురం గ్రామంలో మహిళా భద్రతపై అవగాహన సదస్సు



ఆదోని, జనవరి 30 (అనంతప్రభ)

ఆదోని నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో మహిళల భద్రత, హక్కులు మరియు చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆదోని డివిజన్ డీఎస్పీ మేడమ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మేడమ్ మాట్లాడుతూ, మహిళలు తమపై జరిగే అన్యాయాలు, వేధింపుల విషయంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలు, 112 ఎమర్జెన్సీ సేవలు, షీ--టీమ్స్, పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ప్రతి మహిళకు తన హక్కులపై అవగాహన ఉండటం ఎంతో అవసరమని ఆమె తెలిపారు.

అలాగే గ్రామ స్థాయిలో మహిళల భద్రతకు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత కలిసి బాధ్యత వహించాలని కోరారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మహిళల రక్షణకు అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, గ్రామ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు

## స్వచ్ఛభారత్ -- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ -- స్వచ్ఛ భాష్యం కార్యక్రమం ఘనంగా నిర్వహణ

ఆదోని, జనవరి 30 (అనంతప్రభ)

ఆదోని పట్టణంలోని భాష్యం 2 పాఠశాలలో స్వచ్ఛభారత్ -- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ -- స్వచ్ఛ భాష్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి భాష్యం చైర్మన్ గౌరవనీయులు రామకృష్ణ ముఖ్య ఆశయదాతగా ఉండగా, జెడ్ ఇఓ మేడం మాచాని కవిత ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా సాగింది.

ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ అభియాన్ గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు.

స్వచ్ఛభారత్ అభియాన్ అనేది 2014 సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్రారంభించిన దేశవ్యాప్త పరిశుభ్రత ఉద్యమం అని, దీని ముఖ్య లక్ష్యాలు బహిరంగ మల విసర్జన నిర్మూలన, ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడం, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం అని వివరించారు.

మహాత్మా గాంధీ కలగన్న పరిశుభ్రమైన భారతదేశాన్ని సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

ఈసీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జయకృష్ణ, శానిటైజర్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర,

వార్డు సెక్రటరీ సిద్ధార్థ్, కౌన్సిలర్ సురేష్ , వార్డు సూపర్వైజర్ మధు హాజరై మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలమని తెలిపారు.



అనంతరం భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ,

2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ అభియాన్‌ను ప్రారంభించారని,

2019 నాటికి భారతదేశాన్ని బహిరంగ మల విసర్జన రహిత ) దేశంగా మార్చడం మొదటి దశ లక్ష్యమని పేర్కొన్నారు.

విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పరిశుభ్రత అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో

వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం మహేశ్వరి, ఉపాధ్యాయులు రాఘవేంద్ర, వినోద్, బలరాం, రాహుల్ తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నిజాముద్దీన్ కాలనీలో నూతన క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

యాడికి, జనవరి 30 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రం నందు వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ శ్రీ జె.సి. ప్రభాకర్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, ఆయకట్టు దారులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భద్రత, సౌకర్యాల కల్పన, భక్తుల సహకారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ జె.సి. ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి ముగిసే వరకు అన్ని వర్గాల సమన్వయంతో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. గ్రామ ప్రజలు,



భక్తులు అందరూ సహకరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి పంచాయతీ అధికారి అరుణ్ కుమార్, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, గొర్తి రుద్రమనాయుడు, విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు







## ఆశ్చర్యపరుస్తున్న హైదరాబాదీ ఇడ్లీ



స్విగ్గీ ఆర్డర్లలో ఇడ్లీయే రాజానండి బాబూ.. అల్పాహారాల్లో ఇడ్లీకి ఉన్న క్రేజ్ అలాంటిదండి మరి..!

ఎందుకటే గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్లను ఆ సంస్థ పంపిణీ చేసింది. అల్పాహార ప్రియుల్లో ఆ ఇడ్లీకి ఉన్న క్రేజ్ ఎంతో తన నివేదికలో వివరించింది. అంతేకాదు.. ఈ సిగ్గీ ద్వారానే హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి అరుదైన రికార్డు సొంత చేసుకున్నాడు. ఆ విశేషాలంటో చదివేద్దామా?

ఇడ్లీ.. ఇడ్లీ.. ఇడ్లీ.. అవును! ఇడ్లీకి ఉన్న క్రేజే వేరు. పూర్వకాలం నుంచి అల్పాహారంగా దీనినే తీసుకుంటున్నారు. ఇడ్లీ లేని హోటలూ ఉండదు. బెంగళూరు వాసులు రవ్వ ఇడ్లీలు, చెన్నై వాసులు నెయ్యి, పొడి ఇడ్లీలు ఇష్టపడితే.. హైదరాబాద్ వాసులు కారం పొడి, నెయ్యి, చట్నీలతో కూడిన ఇడ్లీలు ఇష్టపడతారు. అందుకే ఈ ఇడ్లీలకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది. వీటి ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ద్వారా గత ఏడాది కాలంగా రూ.ఆరు లక్షలను కేవలం ఇడ్లీల కోసమే ఖర్చు చేశాడంట. ఇడ్లీలంటే తనకు ఎంత ఇష్టమో ఈ రికార్డు ద్వారా నిరూపించాడు. తన కోసమే కాదు.. తన కుటుంబసభ్యులు, స్నేహితుల కోసం ఏడాది మొత్తంలో 8428 ప్లేట్ల ఇడ్లీలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు.. తాను ఎక్కడికి వెళితే అక్కడ స్విగ్గీలో ఆర్డర్ ఇచ్చేయడం ఈయనకు అలవాటు.

ప్రపంచ ఇడ్లీ దినోత్సవం నాడు ఇడ్లీ ఆర్డర్లపై నిర్వహించిన అధ్యయన నివేదికను స్విగ్గీ సంస్థ విడుదల చేసింది. మరోవైపు ఈ సంస్థ గత ఏడాదికాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్ల ఇడ్లీలను పంపిణీ చేసినట్టు తెలిపింది. ఆ నివేదిక ప్రకారం ఎక్కువ ఇడ్లీలను ఆర్డర్ చేసిన నగరాల్లో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు తెలిపింది.

కోల్‌కతా, కొచ్చి, ముంబై, కోయంబత్తూరు, పుణే, వైజాగ్, ఢిల్లీ నగరాలు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది స్థానాల్లో ఉన్నాయి. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, ముంబై వాసులు డిన్నర్‌గా కూడా ఇడ్లీని ఎక్కువ ఇష్టపడుతున్నట్టు స్విగ్గీ తన సర్వేలో వెల్లడించింది.

చాలా మంది రాత్రి పూట టిఫిన్‌చేసే వాళ్లు కూడా ఇడ్లీపైనే మక్కువ చూపిస్తున్నట్టు ఫుడ్ డెలవరీ సంస్థ స్విగ్గీ పేర్కొంది. అయితే అల్పాహార ఆర్డర్స్‌లో మసాలా దోశ మాత్రం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే, ఇడ్లీ దానిని అనుసరిస్తోంది.

## మామిడిపండుతో టేస్టీ అండ్ సింపుల్ రెసిపీలు

సీజనల్ ఫ్రూట్ మామిడిపండు. వేసవిలో మాత్రమే దొరికే ఈ పండును కచ్చితంగా తినమని చెబుతారు పోషకాహార నిపుణులు. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఇది తినడం వల్ల మన శరీరం ఇనుమును సులువుగా శోషించుకుంటుంది. జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థకు మామిడిపండు ఎంతో అవసరం. అలాగే బరువు తగ్గించే డైట్ లో కూడా ఇది ఒక భాగం. వీటిని తింటూ బరువును సులువుగా తగ్గొచ్చు. వైద్యులు కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింటూ బరువు తగ్గమని సూచిస్తారు. మామిడి పండుతో సింపుల్‌గా చేసుకునే రెసిపీలు ఇవిగో. వీటిని పెద్దగా వండాల్సిన అవసరం లేదు.

మామిడిపండు ఓట్స్ స్మూతీ

ఓట్స్ – రెండు స్పూన్లు
మామిడిపండు – ఒకటి
చియా సీడ్స్ – ఒక స్పూన్
నీళ్లు – ఒక గ్లాసు

తయారీ ఇలా

1. స్టవ్ మీద కళాయియి పెట్టి అందులో ఒక గ్లాసు నీరు వేయాలి.
2. ఆ నీళ్లలో ఓట్స్, చియా సీడ్స్ వేసి ఉడికించాలి అవి మెత్తగా అయ్యాక చల్లారనివ్వాలి.
3. ఈ మొత్తం మిశ్రమాన్ని బ్లెండర్లో వేసి జ్యూస్ లా చేసుకోవాలి. 4. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసులో వేసి పైన మామిడి పండు ముక్కలను వేసుకోవాలి. మామిడి పండు ఓట్స్ స్మూతీ రెడీ అయినట్టే.

కొబ్బరితో మామిడిపండు ఓట్ మిల్

లేత కొబ్బరి – 50 గ్రాములు
కొబ్బరి పాలు – అర గ్లాసు
ఓట్స్ – అర కప్పు
మామిడిపండు ముక్కలు – అరకప్పు
డ్రై ఫ్రూట్స్ తరుగు – గుప్పెడు
తేనె – ఒక స్పూను
యాలకుల పొడి – చిటికెడు

1. ఒక గిన్నెలో పైన చెప్పిన అన్ని పదార్థాలను వేసి బాగా కలిపి రాత్రంతా ఉంచాలి.
2. గిన్నెపై మూత పెట్టడం మర్చిపోవద్దుచ లేదా ఫ్రిడ్జ్ లో పెట్టినా మంచిదే.
3. ఉదయం లేచాక వాటిని అల్పాహారంగా తింటే ఆరోగ్యానికి మంచిది. రుచి కూడా అదిరిపోతుంది.

మామిడి సలాడ్

వర్జిన్ ఆలివ్ ఆయిల్ – ఒక స్పూను
పాలకూర – గుప్పెడు
మామిడిపండు – ఒకటి
తేనె – ఒక స్పూను
మిరియాల పొడి– చిటికెడు

1. పాలకూర ఆకులను బాగా కడిగి సన్నగా తురుముకోవాలి.
2. మామిడిపండును కూడా సన్నగా తరగాలి.
3. సలాడ్ చేయడానికి ఒక గిన్నెను తీసుకొని అందులో ఆలివ్ ఆయిల్ వేసి గిన్నె కింద అడుగుభాగానికి బాగా పట్టించాలి.
4. ఆ గిన్నెలో పాలకూర తరుగును, మామిడిపండు తరుగును వేయాలి.
5. వాటిని బాగా కలపాలి. తేనే, పెప్పర్ కూడా చల్లి బాగా కలుపుకోవాలి.
6. ఆలివ్ ఆయిల్‌ను పైన చల్లుకొని సలాడ్ తినాలి.

ఈ మామిడి సలాడ్ కంటికి, చర్మానికి, మెదడుకు, కాలేయ పనితీరుకు మేలు చేస్తుంది.



## దగ్గుతో బాధపడుతుంటే కేవలం 10 నిమిషాల్లో ఇలా సిరప్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండి

వాతావరణంతో పాటు వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి జలుబు, దగ్గు, జ్వరం, అలెర్జీలు. వీటిలో అతి సాధారణంగా జలుబు, దగ్గు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. మార్కెట్లో దొరికిన దగ్గు సిరప్‌లనే ఎక్కువ మంది వినియోగిస్తారు. అయితే పూర్వం ఈ దగ్గు సిరప్‌లు ఏవి ఉండేవి కాదు. వారు ఇంట్లోనే దగ్గుకు ఔషధాన్ని తయారు చేసుకొని తాగేవారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇది తయారైపోతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్టులూ ఉండవు. కాబట్టి సహజ పద్ధతిలో మీరు కూడా ఇంట్లోనే ఇలా దగ్గు సిరప్ తయారు చేసుకొని తాగితే మంచిది.

ఇంట్లోనే దగ్గు ఔషధం తయారీకి ఐదు పదార్థాలు కావాలి. తేనే, మిరియాలు, తులసి, అల్లం,



నిమ్మకాయ వంటి వాటితో ఈ ఔషధాన్ని తయారు చేస్తారు. వీటన్నింటిలో కూడా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పిని, మంటను నయం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి. చల్లని వాతావరణంలో వచ్చే వ్యాధులతో పోరాడుతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

తయారీ ఇలా..

ఈ దగ్గు సిరప్ తయారు చేయడానికి ముందుగా కళాయిని స్టవ్ మీద పెట్టండి. ఆ కళాయిలో ఒక కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు, తరిగిన నిమ్మకాయ ముక్కలను వేయండి. మిశ్రమం సగానికి తగ్గేవరకు చిన్న మంట మీద మరిగించండి. తరువాత అర స్పూను మిరియాల పొడిని జోడించండి. అందులోనే నాలుగు తులసి ఆకులు వేసి మరిగించండి. తర్వాత స్టవ్ కట్టేయండి. గోర-ువెచ్చగా మారాక ఒక స్పూను తేనెను అందులో కలపండి. ఆ మిశ్రమాన్ని ఒక సీసాలో వేసి భద్రపరుచుకోండి. మూడు పూటలా భోజనం చేశాక ఒక టేబుల్ స్పూన్ ఔషధాన్ని తాగండి. ఇలా వారం రోజులపాటు ఈ ఔషధాన్ని సేవిస్తే దగ్గు సహజసిద్ధంగానే తగ్గిపోతుంది. సాధారణంగా వచ్చే దగ్గు అయితే ఈ ఔషధాలకు నయం అవుతుంది. ఈ ఔషధానికి దగ్గు నయం కాకుండా ఉంటే అది తీవ్రమైనదిగా పరిగణించవచ్.చు అప్పుడు వైద్యులను కలిసి అల్లోపతి మందులను వాడండి.

దగ్గు మందుల వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్టులు వస్తున్నట్టు ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. కొన్ని దేశాల్లో కొన్ని రకాల దగ్గు మందులను నిషేధించారు. దానికి కారణం అందులో వాడుతున్న కొన్ని రసాయన సమ్మేళనాలే. ఇలా ఇంట్లోనే సహజసిద్ధంగా దగ్గు ఔషధాన్ని తయారు చేసుకుంటే, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు. చెడు ప్రభావాలు పడవు. ఈ మందు మీకు సరిగా పనిచేయకపోయినా, దీనివల్ల కలిగే నష్టం మాత్రం ఉండదు. కాబట్టి ఒకసారి దగ్గుకు ఈ ఔషధాన్ని తయారు చేసుకొని వాడి చూడండి. మీకు దీని వల్ల దగ్గు తగ్గితే భవిష్యత్తులో అల్లోపతి మందులు వాడాల్సిన అవసరం ఉండదు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com